

## రాముని గుండ్ల తండాలో అంగరంగ వైభవంగా శీతలా భవాని పండుగ

- అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న తండ సర్పంచ్ సంగీత సురేష్ నాయక్

02లో

తెలుగు జాతి దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 12 ఆగస్టు 2026 పేజీలు:07



## నకిరేకల్‌లో ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం ప్రారంభం



2 లో

## కష్టపడి చదివి కలలను సాకారం చేసుకోండి



- కేజీబీవీ విద్యార్థులకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11(ప్రజాజ్యోతి):**

కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు.మంగళవారం ఆత్మకూరు(ఎస్) కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులు,వంటగది,వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి విద్యాభ్యాసం,భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2 లో ..






## సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఫిర్యాదులు,కేసులు పెండింగ్‌లో ఉండొద్దు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11(ప్రజాజ్యోతి):**

సైబర్ మోసాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు అధికారులను ఆదేశించారు.సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సూర్యాపేట డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో ..




## సునంద రైస్‌మిల్‌పై కేసు

- 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంలో తేడాలు.. రూ.22 కోట్ల విలువ
- బాధ్యులపై కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

**గరిడేపల్లి,ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని సునంద రైస్‌మిల్‌పై ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.తనిఖీల్లో సుమారు 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వల్లో తేడాలు గుర్తించినట్లు సివిల్ సప్లైస్ అధికారులు తెలిపారు.ఈ ధాన్యం విలువ సుమారు రూ.22 కోట్ల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు మిల్లుపై దాడులు నిర్వహించగా, శనివారం సివిల్ సప్లైస్ అధికారులు మిల్లులో మరోసారి తనిఖీలు చేపట్టి ధాన్యం నిల్వలు,రికార్డులను పరిశీలించారు.

మిగతా 2 లో ..

# సైబర్ మోసాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

తరువాయి బాగం ..

ఈ సందర్భంగా గత నెలలో నమోదైన కేసులు,దర్యాప్తు పురోగతి,పెండింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమీక్షించారు.పోలీసు అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ బాధితులకు వేగంగా సేవలు అందించాలని తెలిపారు.నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు క్షేత్రస్థాయి సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు.డీఎస్పీలు,సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు సిబ్బంది విధి నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎస్పీ సూచించారు.సిబ్బందిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డీఎస్పీ రవి,డీఎస్పీ ప్రసన్న కుమార్,సీఐలు వెంకటయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు,రాజశేఖర్,డివిజన్ ఎస్సైలు,టెక్నికల్ టీం ఎస్సై రాజశేఖర్,డీసీఆర్బీ ఎస్సై ఝాన్సీ రాణి,ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి కలలను సాకారం చేసుకోండి

తరువాయి బాగం ..

పెద్దయ్యాక ఏమవుతారని ప్రశ్నించగా పలువురు విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్ అవుతామని ఉత్సాహంగా సమాధాన మిచ్చారు.వారి ఆత్మవిశ్వాసాన్ని అభినందించిన కలెక్టర్.. "సొంత కాళ్లపై నిలబడేందుకు చదువే ముఖ్యమైన మార్గం.కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి" అని సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

### నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులకు అందిస్తున్న మెనూ,భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.భోజనం నాణ్యతగా ఉందని,ఇదే ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. చదువుతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

### పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం,భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విశాల్,తహసీల్దార్ అమీన్ సింగ్,ప్రిన్సిపాల్ వై.సరస్వతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాముని గుండ్ల తండాలో అంగరంగ వైభవంగా

# శీతలా భవాని పండుగ

తరువాయి బాగం..

మల్లేపల్లి, ఆగస్టు11,(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం మల్లేపల్లి మండల కేంద్రంలోని రామునిగుండ్ల తండాలో బంజారా సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శీతలా భవాని పండుగ ఘనంగా జరిగింది. బంజారా సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ఈ వేడుకలో తండా సర్పంచ్ సంగీత సురేష్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తండా సర్పంచ్ సంగీత సురేష్ నాయక్ హాజరై శీతలా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.తండా పరిధిలో ఉన్న బంజారా నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఒకే వేదికపైకి చేరి ఐక్యతను చాటారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొని బంజారా జానపద సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పండుగను మరింత శోభాయమానం చేశారు.శీతలా భవాని పండుగ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా, వారి చరిత్ర, సంస్కృతి, ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ పండుగ బంజారా సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.

## నకిరేకల్‌లో ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం

# ప్రారంభం



నకిరేకల్: ఆగస్టు 11 ప్రజా జ్యోతి

తరువాయి బాగం ..

: నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షల అనంతరం శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు, ఆపరేషన్ అనంతరం ఉచితంగా కంటి అద్దాలను కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నాలుగు రోజుల పాటు ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గత ఏడాది సుమారు 1,000 మందికి కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన కంటి చూపును అందించడమే లక్ష్యంగా ఈ సేవలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ప్రజలు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి,,రాజూ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, పుష్పగిరి ఆసుపత్రి డాక్టర్ రాజేష్ మరియు వైద్య బృందం, మండల పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య, టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సునంద రైస్‌మిల్‌పై కేసు

తరువాయి బాగం ..

తనిఖీల్లో గుర్తించిన తేడాల ఆధారంగా కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.ఈ వ్యవహారంలో మిల్లు పార్ట్‌నర్లుగా ఉన్న కస్తూరి సునంద,అవినాష్, ఆకాష్,అకౌంటెంట్ ఇంజమూరి గౌతమ్పై కేసు నమోదు చేసినట్లు సమాచారం.సోమవారం వారిని రిమాండ్‌కు తరలించి జైలుకు పంపినట్లు తెలిసింది.కాగా,కేసు నమోదు కాకుండా ఉండేందుకు మిల్లుకు సంబంధించిన వ్యక్తులు పెద్ద ఎత్తున పైరవీలు చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోం ది.అయితే అధికారులు,పోలీసు లు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గ కుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు సమాచారం.



# ఓనమాలు నేర్పిన పాఠశాలకు.. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చేయూత

**- వెంపటి ప్రాథమిక పాఠశాలకు డ్రమ్ములు అందజేసిన మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న**
**- చదువు నేర్పిన బడికి తిరిగి సేవ చేయడం గొప్ప బాధ్యత అంటున్న గ్రామస్తులు**

**తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):**

తాను చిన్ననాటి ఓనమాలు నేర్చిన పాఠశాలపై ఉన్న మమకారాన్ని చాటుకుంటూ వెంపటి గ్రామ మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న తనవంతు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలకు తన తన తల్లిదండ్రులైన భాష బోయిన అంజయ్య - ఉప్పలమ్మ ల జ్ఞాపకార్థం డ్రమ్ము లను గ్రామస్తుల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివనపల్లి శ్రీనివాస్ కు అందజేశారు. వెంకన్న వెంపటి ప్రాథమిక పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని, అనంతరం ప్రజాజీవితంలోకి డుగుపెట్టి గ్రామ మాజీ ఉపసర్పంచ్‌గా రాజకీయ నాయకునిగా ఎదిగారు. తాను ఎదగడానికి పునాది వేసిన పాఠశాలను, అక్కడి పాధ్యాయులు అందించిన విద్యా బోధనను ఎప్పటికీ మరువకుండా పాఠశాల అవసరాలకు తనవంతు సహకారం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.తన తల్లిదండ్రుల జ్ఞాపకాలను కేవలం ఇంటికే పరిమితం చేయకుండా, విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మలచడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలో జరిగే ప్రార్థనా కార్యక్రమాలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యా కార్యక్రమాల్లో విద్యార్థులకు డ్రమ్ములు ఉపయోగపడనున్నాయి.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...సమాజంపై బాధ్యత తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి ఏదైనా చేయాలనే ఆలోచనతోనే ఈ సహాయం చేసినట్లు తెలిపారు. నా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం



విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించడం ద్వారా వారి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.తాను చదువుకున్న బడికి తిరిగి ఏదైనా ఇవ్వగలగడం ప్రతి పూర్వ విద్యార్థికి గర్వకారణం" అని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలలకు సహాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు మరింత మంది ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు డ్రమ్ములను అందించిన భాష బోయిన వెంకన్నను ఉపాధ్యాయులు,ఎ విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, వార్డు సభ్యుడు పులిగుజ్జ నరసయ్య,మాజీ సర్పంచ్ అబ్బగాని సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదగాని రాజయ్య, సగ్గం నరసయ్య, చంటి వెంకన్న,బోళ్ల నరసయ్య, చిర్ర దిలీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మునగ కోటయ్య మృతదేహానికి దైద రవీందర్ నివాళి

**కేతేపల్లి ఆగస్టు 11 . ప్రజా జ్యోతి**

కేతేపల్లి: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ మునగ లింగమల్లు తండ్రి మునగ కోటయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కోటయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కేతేపల్లి మాజీ ఎంపీపీ జటంగి వెంకటనరసింహ యాదవ్, సైదులు యాదవ్, నరేష్, ప్రవీణ్, మహేష్, నర్సింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాల భవనానికి కొత్త రంగులు

**- ఆగస్టు 15 వేడుకల నాటికి సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు**

**నాగారం ఆగస్టు 11 ప్రజా జ్యోతి.**

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనానికి పెయింటింగ్ పనులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో భవనానికి రంగులు వేయిస్తున్నట్లు వారు తెలిపారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ సతీష్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని తెలిపారు.



# గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**- ప్రాంతీయ అభివృద్ధికి మండల కేంద్రం ఎంతో కీలకం.. బహుజన ప్రజా సమితి డిమాండ్**

**తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):**

గొట్టిపర్తిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బహుజన ప్రజా సమితి (బీపీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు గొట్టిపర్తి నూతన మండల కేంద్రం ఏర్పాటు సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు బీపీఎస్ అధ్యక్షుడు అడ్వకేట్ చింతకుంట్ల హరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గొట్టిపర్తి మండల కేంద్రంగా ఏర్పాటైతే పరిసర గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. జలాల్ పురం, రావులపల్లి తండా, రాఘవపురం, రావులపల్లి, గొట్టిపర్తి, మామిడాల, మానాపురం తండ తదితర గ్రామాల ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.నూతన మండల కేంద్రం ఏర్పాటుతో మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, విద్యాసంస్థలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా వారాంతపు అంగడి ఏర్పాటుతో పాటు కొత్త దుకాణాలు, వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.కొత్త రహదారుల నిర్మాణంతో ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమవుతుందని, భూముల విలువ పెరగడంతో పాటు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, ఇతర నిత్యావసరాలు స్థానికంగానే



లభించే అవకాశం ఉంటుందని అన్నారు.గొట్టిపర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం కేవలం పరిపాలనా సౌకర్యం మాత్రమే కాదు.. చుట్టుపక్కల గ్రామాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే నిర్ణయం అని బహుజన ప్రజా సమితి నాయకులు పేర్కొన్నారు.గొట్టిపర్తి నూతన మండల కేంద్రం ఏర్పాటు సాధన కమిటీ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) గొట్టిపర్తి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు, యువత, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతకుంట్ల నాగేష్, పరమేష్, తడకమల్ల యాకయ్య, అవిలయ్య, సురేష్, అశోక్, బన్నీ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
బుధవారం 12 ఆగస్టు 2026

## మాలల హక్కుల పోరాట అమర వీరులకు ఘనంగా నివాళులు

**మిర్యాలగూడ, ఆగస్టు 11,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సి ఉద్యోగుల సంక్షేమ భవన్ లో మంగళవారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి వి రావు సహా మాలల హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన మాల అమరవీరులకు మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి హాజరై మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొని అసువులు బాసిన అమరవీరులు గోపతోటి నారాయణ, పానంగి శేషయ్య, రెడ్డిసత్యనారాయణ,సుదర్శన్ ఉద్యమంలో అసువులు బాసినారని వారికి హృదయ పూర్వక నివాళులర్పిస్తూ, వాళ్ల ఆశయాలు కొనసాగిస్తా మన్నారు. ఎస్సి వర్గీకరణ అడ్డుకొని రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రతి ఒక్కరూ గొంతెత్తి ప్రశ్నించాలని,వర్గీకరణ ను అడ్డుకొని తీరాలన్నారు. మాలల హక్కుల కోసం రాజకీయాల కతీతంగా అందరూ ఏకం కావాలని అప్పుడే మాలల హక్కుల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలకు ఫలితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్,మాల మానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్, మాల మహానాడు రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినవ్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్షుడు మర్రి జోజి కుమార్,సామ కోటయ్య, పెరుమళ్ళ జీవన్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రతిభకు ప్రోత్సాహం

**దామరచర్ల, ఆగస్టు 11,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల కేంద్రం లోని భవిత కేంద్రంలో మంగళవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం నిర్వహించిన మండల స్థాయి ఆటపోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభనుచాటుకున్నారు. సమగ్ర శిక్షలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పోటీల ద్వారా వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని మండల విద్యాధికారి లావూరి సైదా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు కవిత,యల్.రవి, యన్ లక్ష్మీ,విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి అధికారులు,

## - ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్, -ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి




నకిరేకల్: గ్రామ పంచాయతీల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నకిరేకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు తదితర ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించేందుకు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు.

# ఇంద్రపాల నగరం విద్యా ఆగ్రో రైస్మిల్లులో విజిలెన్స్ తనిఖీలు





రామన్నపేట ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం లోని విద్యా ఆగ్రో రైస్ మిల్లులో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి విజిలెన్స్ బృందం సభ్యులు తనిఖీలు చేపడుతున్నారు. రైస్ మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ఎగుమతి, దిగుమతి ధాన్యం రికార్డులను పరిశీలిస్తున్నారు.కోట్ల రూపాయల సీఎంఆర్ బియ్యం పక్కదారి పట్టించారనే ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. 2023 నుంచి మిల్లు పేరు మార్చి సీఎంఆర్లో అక్రమాల ఆరోపణలపై ఆరా, మూడేళ్ల రికార్డులు, నిల్వలతో పాటు అప్పటి అధికారుల పాత్రపైనా పరిశీలిస్తున్నట్లు సమాచారం. తనిఖీలు రాత్రి కూడ కొనసాగు తాయని పూర్తి అయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వారు తెలిపారు. ఈతనిఖీల్లో ఈటీఎఫ్ ఓఎసీ ఆంజయ్య, డీఎం హరికృష్ణ, డీఎస్ఓ రోజరాణి, డీటీ బాలమణి లు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితులు.. ఆరుతడిపంటలే వేయండి..

## - మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్...
## - ఎర్రపహాడ్ రైతులతో మాట ముచ్చట - రైతులకు కలెక్టర్ సూచన..







నూతనకల్... ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):

వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్.. రైతులతో మాట-పంట మార్పిడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి రైతులతో ముచ్చటించారు కలెక్టర్.. రైతు కొండ్ర వెంకటరెడ్డి, వినోద పొలాల్లో పత్తి, కంది ఆయిల్ ఫామ్ అంతర పంటలను చూసి వారికి సలహాలిచ్చారు. ఈమేరకు ఆయన ఆయన మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నాయని తక్కువ వాటర్ తో పండే పంటలను ప్రోత్సహించాలని రైతులకు సూచించారు.. ఖాళీగా ఉన్న భూములను గుర్తించి, ఆ రైతులను పంట మార్పిడి వైపు మళ్లించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. పది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.. మండలాల్లో విత్తనాలను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, విస్తరణ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు కలెక్టర్. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి భారతి, తహసిల్దార్లు శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సునీత, వ్యవసాయ అధికారులు సైదా నాయక్, జానయ్య, ఎర్రబాహాడ్ సర్పంచ్ లింగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి అధికారులు,

## - ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్,
## - ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):

గ్రామ పంచాయతీల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు తదితర ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి




తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించేందుకు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. తహసిల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో ఉమేష్ కుమార్, ఐత రాజు యాదయ్య, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, బత్తుల అనంతరెడ్డి, ఎల్లెందుల కిట్టు, చిరుమర్తి ధర్మయ్య, దొండ రమేష్, కొంపెల్లి సైదులు, దాసరి మల్లేష్, బోడ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రజాసేవలో అన్వర్ అంకితభావం

## - అమీర్ అలీ ఫౌండేషన్ పురస్కారం

హాలియా,ఆగస్టు11(ప్రజా జ్యోతి)


గత రెండు దశాబ్దాలుగా నిస్వార్థ సామాజిక సేవ అందిస్తున్న అన్వరొద్దీన్ (అన్వర్) ప్రతిష్ఠాత్మక అమీర్ అలీ ఫౌండేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. 1999లో విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన,2005 నుంచి వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా పేద వ్యాపారులకు అండగా నిలుస్తున్నారు. మిత్రుల సహకారంతో నిరు పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు తన స్నేహితులతో కలిసి ఆర్థిక సాయం చేయడం,కరోనా సమయంలో తన వంతు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయన సేవ నిరతికి నిదర్శనం.స్వయంగా రక్తదానం చేస్తూ యువతను ప్రేరేపిస్తున్న అన్వర్ నిస్వార్థ సేవలను కొనియాడుతూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలీ ఈ పురస్కారాన్ని ప్రకటించారు. తల్లి దండ్రులు నేర్పిన సేవా విలువలే తనకు మార్గదర్శకమని,సమాజ సేవ తనకెంతో ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఈ సందర్భంగా అన్వర్ పేర్కొన్నారు.



# పాల ధరల పెంపు.. సామాన్యుడి పాలిట భారమే!

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలపై పాల ధరల పెంపు మరింత భారాన్ని మోపుతోంది. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పాల సెంటర్లలో ఆవు, గేదె పాలు లీటర్‌కు రూ. 90గా విక్రయిస్తున్నట్లు ప్రకటించడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి కుటుంబంలో చిన్నారులు, వృద్ధులు సహా ప్రతిరోజూ పాలు వినియోగించడం అనివార్యంగా మారింది. లీటర్‌కు రూ.90 చెల్లించాల్సి రావడంతో నెలవారీ పాల ఖర్చు గణనీయంగా పెరుగుతోందని పేద, మధ్యతరగతి కుటుంబాలు వాపోతున్నాయి. ఇప్పటికే కూరగాయలు, నిత్యావసర సరుకులు, వంటగ్యాస్ తదితర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న తమపై పాల ధరల పెంపు అదనపు భారంగా మారిందని పేర్కొంటున్నారు.పాల ధరల పెంపు ప్రభావం టీ, కాఫీ వంటి పానీయాలపై కూడా పడే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# యాగాలతో ప్రయోజనమేమి... ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి...!

## - ఈనెల 13న,జరిగే కే ఆర్ ఎం సమావేశంలో అఖిలపక్షాన్ని పిలవాలి
## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి



**మిర్యాలగూడ, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి ):**

యాగాలు చేయడం వలన ప్రయోజనం లేదని, ఉన్న నీటి వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో ప్రభుత్వం ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని,వర్షాభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఖరీఫ్ సాగుపై అఖిల పక్ష సమావేశం జరిపి చర్చించి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు . మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఈనెల 13వ తేదీన జరిగే కృష్ణ నది మేనేజ్మెంట్ బోర్డులో వివరించాలని ఆయన కోరారు.ఇటీవలకురిసిన వర్షాల ప్రభావం వల్ల ఆల్మట్టి ప్రాజెక్టులోకి 129 టీఎంసీల సామర్థ్యానికి గాను 124 టీఎంసీల నీరు వచ్చి చేరిందని,అక్కడి నుండి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువ నున్న నారాయణపూర్ ప్రాజెక్టుకు వదులుతున్నారని తెలిపారు. 37 టీఎంసీల సామర్థ్యం కలిగిన నారాయణపూర్ నిండిందని అక్కడినుండి 9:30 టిఎంసిల సామర్థ్యం గల జూరాలకు 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారని చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుండి 23 వేల క్యూసెక్కుల నీటిని 217 టీఎంసీల సామర్థ్యం కలిగిన శ్రీశైలం ప్రాజెక్టుకు 23 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని శ్రీశైలం లో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్ని నిండిన తర్వాతనే సాగర్ కు నీటిని విడుదలచేస్తామనడం అన్యాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం వర్షాల కోసం నీటి యజ్ఞం చేయడం కంటే రావాల్సిన నీటి కోసం పోరాటం చేయటం సరి అయిందని వారు తెలిపారు. ఉన్న నీటిని కాలువలకు వదలడం వల్ల బోర్లు బావులకు భూగర్భ జలాలు పెరుగుతాయని దాంతో మెట్ట పంటలకుఉపయోగపడుతుందన్నారు. మిర్యాలగూడప్రాంతంలో వందలాది రైస్ మిల్లు ఉన్నాయని మిల్లు నడవకపోతే అందులో పనిచేసి వేలాది మందికార్మికులు ఉపాధిని కోల్పోవడం మే గాక బియ్యం ధరలు కూడా పెరుగుతాయ న్నారు. లక్ష కోట్లతో నిర్మించబడిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎంతవరకు అవకాశం ఉంటే అంతవరకు నీటిని వదిలి సేద్యం అయ్యేలా చూడాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పూడిక బాగా పెరగటం వల్ల నీటి నిలువ తగ్గుతుందని నిపుణులు తెలుపుతున్నారని, పూడికను తొలగించడం వల్ల సుమారు 100 టీఎంసీల నీరు రిజర్వ్ చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు. యజ్ఞ యాగాలు చేయడం వల్ల ప్రయోజనం అంతగా ఉండదని ఉన్న నీటి ఏ విధంగా వాడుకోవాలో ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు పట్టణ కమిటీ కార్యదర్శి భావండ్ల పాండు లు పాల్గొన్నారు.

---

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

## రాజపేట తండా సర్పంచ్ కొడాల వెంకట్‌రెడ్డి



- క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి.
- విద్యార్థినులకు అండగా నిలిచిన రాజాపేట సర్పంచ్.
- కస్తూరిబా విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత.

**మర్రిగూడ ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని రాజాపేటతండా సర్పంచ్ కొడాల వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులను క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా సామగ్రిని అందజేశారు. పాఠశాలకు వెళ్లిన ఆయన విద్యార్థుల అవసరాలను తెలుసుకుని రింగ్ బాల్స్, వాలీబాల్స్, షటిల్స్, పుట్ బాల్స్, ఖోఖో క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు, క్రీడా పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు తగిన క్రీడా వసతులు, సామగ్రి అందుబాటులో ఉంటే వారు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సర్పంచ్ కొడాల వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశభక్తి నినాదాలతో "హర్ ఘర్ తిరంగా ర్యాలీ"



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లిలో పాఠశాల విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. పోచంపల్లి పట్టణ అధ్యక్షులు డబ్బికర్ సాహెష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు వట్మారి అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ గొప్పతనం పట్ల అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, చిక్క కృష్ణ, బస్వాలింగం, ఎస్సీ మోర్చా జిల్లా



అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి, సత్యనారాయణ, బిక్షపతి, బైరు వెంకటేష్, పల్లెకడి బస్వాయ గౌడ్, పట్టణ సెక్రటరీ రామిడి యాది రెడ్డి, ఏలే శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, కేసరం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి):

శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామివారికి మంగళవారం పంచామృత అభిషేకం, 108 తమలపాకులతో ఆకుపూజ, గంధ సింధూర సమర్పణ, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక పూలదండలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాశ్వత ఆకుపూజకు ములుగు లింగం బాబుసత్యవతి దంపతులు, కర్నాటి శ్రీనివాస్ పద్మావతి దంపతులు, దేవులపల్లి అజయ్అమిత దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్, ప్రార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య, పిట్టల గురవయ్య, కస్తల శంకర్, అర్చకులు హరీష్ కుమారాచార్యులు, వెంకట సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రమోద్ కుమార్, సుజాత, ప్రసన్న, కవిత, యశస్విని, ఆలయ సిబ్బంది వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన మునగ కోటయ్యకు ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులు

కేతేపల్లి ఆగస్టు 11 ప్రజా జ్యోతి

కేతేపల్లి: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మునగ కోటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పూన్న కైలాస్ నేత, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల సౌకర్యమే లక్ష్యం

గరిడేపల్లి,ఆగస్టు 11(ప్రజా జ్యోతి):

విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వారి సౌకర్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అన్నారు. గరిడేపల్లి మండలంలోని 38 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం తో పాటు పాఠశాలల్లో సమాన త్వ భావనను పెంపొందించేందు కు ఏకరూప దుస్తులు, బూట్ల పంపిణీ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియో గం చేసుకుని విద్యలో రాణించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,ఏపీఎం అజయ్, ప్రధానోపాధ్యాయులు బాల సైదిరెడ్డి,బాలస్వామి,సైదులు, వీరబాబు,వీరస్వామి,విజయ లక్ష్మి,ఐమావతి,రమేష్,సీఆర్పీ లు రామకృష్ణ,అశోక్ కుమార్, ఉమా,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా ఎంఎల్ఎఫ్ జనరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్ ఎన్నిక

రామన్నపేట, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఎం ఎల్ ఎఫ్ జనరల్ సెక్రటరీగా రామన్నపేటకు చెందిన న్యాయవాది ఏ జి పి సుక్క శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బలహీన వర్గాల న్యాయ వాదుల హక్కులు, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని శ్రవణ్ కుమార్ తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎం ఎల్ ఎఫ్ ఆశయాలతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామన్నపేట ఎం ఎల్ ఎఫ్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఆయనను అభినందించారు.